## చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టంగా వ్యవహరించాలి

**-కేంద్ర వ్యయ పరిశీలకులు భేరా రాందరి**



పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రాందరి

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : జిల్లాలోని చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అసెంబ్లీ ఎన్నికల కేంద్ర పరిశీలకులు బేరా రామ్‌దరి సూచించారు. ఎన్నికల సందర్భంగా గురువారం నాగర్‌కర్నూల్‌కు చేరుకున్న ఆయన పలు ప్రాదేశాలను పరిశీలించి తనిఖీ చేశారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులుగా ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ 2009 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్‌కు చెందిన భేరారామ్‌దరి జిల్లా ఎన్నికల వ్యవ పరిశీలకులుగా నియమించిందని కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లాకు చేరుకుని తనిఖీ బృందాల పనితీరును ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ, వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి, రవాణా నోడల్ అధికారి, ఎక్సైజ్ నోడల్ అధికారి, నియోజకవర్గాల సహాయ వ్యయ అధికారులు, వ్యయ పర్యవేక్షణ బృందం, పోలీసు నోడల్ అధికారి, ఆదాయపు పన్ను నోడల్ అధికారి, CGST & CGST నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొల్లాపూర్ ఎక్స్‌రోడ్, తాడూర్, వంగ్రకల్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను కేంద్రబృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : ఈనెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గురువారం డివిజనల్ ఇంజినీర్ శ్రీధర్‌శెట్టి ప్రకటనలో తెలిపారు. వివిధ ఆర్గనైజేషన్స్, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు ఏదేని సమస్య ఉంటే సర్కిల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించే విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో పాల్గొని ఫిర్యాదులను అందించాలన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

తాడూరు, నవంబర్ 2 : మండలంలోని అల్లాపూర్ గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు అల్పాహారం అందజేసినట్లు హెచ్‌ఎం కట్టా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మొత్తం 57 మంది విద్యార్థులకు అల్పాహారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# నాగంకు బీఆర్ఎస్ శ్రేణుల ఘనస్వాగతం

**-జిల్లాలో నాగంకు ఘన స్వాగతం**

నాగర్‌కర్నూల్, నవంబర్ 2: మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డికి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి నాగర్‌కర్నూల్‌కు వచ్చిన నాగంకు జిల్లా పొలిమేర మండలం అయిన తిమ్మాజీపేటలో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా బిజినేపల్లి మీదుగా నాగర్‌కర్నూల్‌కు నాగం, మర్రి జనార్దన్‌రెడ్డిల కా న్వాయ్ చేరుకుంది. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి, నాగం త నయుడు నాగం శశిధర్‌రెడ్డిలు అం బేద్కర్ విగ్రహానికి పూలమాల వే శారు. అనంతరం కాన్వాయ్ నేరుగా పార్టీ కార్యాలయానికి చేరుకుంది. నాగంకు తిమ్మాజిపేట, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ మండలాల్లో అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, నవంబర్ 2 : ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత మొదటిసారి జిల్లాకు విచ్చేసిన మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి మండల ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిజినేపల్లిలో గురువారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌చైర్మన్ కురుమయ్య, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

**తిమ్మాజిపేటలో..**

తిమ్మాజిపేట, నవంబర్ 2 : కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి..బీఆర్ఎస్‌లో చేరిన మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి పార్టీలో చేరిన తర్వత నియోజకవర్గానికి తొలిసారిగా రావడంతో గురువారం జిల్లా సరిహద్దు మండలంలోని మరికల్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్వయంగా నాగంకు శాలువా కప్పి, బొకే ఇచ్చి అలింగనం చేసుకున్నారు.



బిజినేపల్లిలో ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు

**బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**

తెలకపల్లి, నవంబర్ 2 : మండలంలో గురువారం బీఆర్ఎస్ నాయకుల ప్రచారం ముమ్మరంగా కొనసాగింది. గత కొద్ది రోజులుగా ఆ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి మరోసారి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.అన్ని వార్డుల్లో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏ పథకాలను ఏ విధంగా అమలు పరుస్తారో వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**వెంకటాపూర్‌లో ప్రచారం**

బిజినేపల్లి, నవంబర్ 2 : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మర్రిజనార్దన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ పులేందర్‌రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి, నరసింహారెడ్డి, రాములు, శివ తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నాగంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

## సీఎం కేసీఆర్‌తోనే అభి వృద్ధి

**- మర్రి జమున**

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబర్ 2 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి మర్రిజమున తెలిపారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డులో ఇం టింటికి తిరుగుతూ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. అభివృద్ధే మర్రిని ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ కల్పన, వైస్‌చైర్మన్ బాబురావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి మర్రి జమున

# నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : నేటి నుంచి జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ గురువారం తెలిపారు. లాంఛనప్రాయ ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తూ నవంబర్ 3న తెలంగాణ శాసనసభ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ రాష్ట్ర ఎన్నికల కమిషన్, విడుదల చేసిన వెంటనే, ఆర్‌వో కార్యాలయాల్లో నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి ప్రతిరోజూ నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు సీసీ కెమెరాలతో పాటు వీడియో కెమెరాలతో చిత్రీకరిస్తున్నామన్నారు. ఆర్‌వో కార్యాలయం బయట, లోపల కూడా సమయ నిబంధనల కోసం ఎలక్ట్రానిక్ వాచ్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌వో కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో ఇతరులు ఎవరికి అనుమతి ఉండదన్నారు. నామినేషన్లు స్వీకరించే మొదటిరోజు నుంచి ప్రక్రియ ముగిసేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా ఆర్‌వో కార్యాలయాల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటుందన్నారు.

**మాతృమరణాలు సంభవించొద్దు**

నాగర్‌కర్నూల్, నవంబర్ 2 : జిల్లాలో మాతృ మరణాలకు వైద్య సిబ్బంది అలసత్వమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఉదయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన మాతృ మరణాలు సంభవించడానికి గల కారణాలపై రఘుపతిపేట, తాడూరు, సిద్దాపూర్, లింగాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, వైద్యసిబ్బంది, మాతృ మృతుల కుటుంబ సభ్యులతో మరణాల గల కారణాలను సమీక్షించారు. జిల్లాలో మాతృ మరణాలకు ఆస్కారం లేనివిధంగా వైద్యులు, వైద్య ఆ రోగ్య, శాఖ సిబ్బంది పనిచేయాలన్నారు. గర్భిణీ మహిళలకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ వైద్యసహాయం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, గైనకాలజిస్ట్ డాక్టర్ నీలిమ, స్రవంతి పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. Cont. 7799955358, 7799955357

NT-MBNR

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.

NT-320324-All

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

**PUBLIC NOTICE FOR CHANGE OF NAME**

I, **M A HAMID SIDDIQUI** (New Name) S/o **M A WAHEED SIDDIQUI**, previously called **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** (Old Name) R/o H. No. 1-4-134-A-9/2, , kn Colony New Prem Nagar Street at Mahabubnagar Town and District Telangana State-509001, do here by Change My Name From **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** (Old Name), to my subscribing name **M A HAMID SIDDIQUI** (New Name) with Immediate effect. And from today **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** is known to be as "**M A HAMID SIDDIQUI**".

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.